RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# ధర్మ బిక్షం పేదల పక్షం

## ధర్మబిక్షం జీవితం నీరు పేదలకు అంకితం

**– మండల సిపిఐ కార్యదర్శి బుర్ర శేఖర్**



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి మర్రిగూడ :తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు బొమ్మగాని ధర్మ బిక్షం 15వ వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ మాట్లాడుతూ ధర్మ బిక్షం నైజాం ప్రభుత్వాన్ని గద్దె దించడంలో కీలక పాత్ర వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలకు రూపకల్పన చేసిన ధర్మ భిక్షం పేద ప్రజల పెన్నిధిగా పేరుగాంచారని ఆయన పేర్కొన్నారు. ధర్మ బిక్షం గారు పేదల పక్షాన పనిచేస్తూ తన జీవితాన్ని నిరుపేదలకు అంకితం చేశారని అన్నారు. ధర్మ బిక్షం గారు శాసన సభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా, నేటి రాజకీయ నాయకులకు ఆదర్శంగా ప్రజలకు సేవ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా గీత కార్మిక ఉద్యమాన్ని నిర్మించడం జరిగిందన్నారు ఆయన బాటలో విద్యార్థులు యువకులు వేలాది మంది కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులు అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి, గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శిఎరుకల నిరంజన్ , సిపిఐ మండల నాయకులు అయితగోని వెంకటయ్య ,వేముల సత్తయ్య, కర్నాటి అంజయ్య, ఎరుకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# మామిడి సీజన్‌కు రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు చిలుక మధుసూదన్ రెడ్డి

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 26:-బాటసింగారం, మామిడి సీజన్ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి మరింత ఎక్కువ దిగుబడి సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం మధ్యాహ్నం బాటసింగారం పండ్ల మార్కెట్ కార్యాలయంలో మామిడి సీజన్ ఏర్పాట్లపై రైతులు, వర్తకులు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మామిడి పండ్లు తీసుకువచ్చే రైతులకు మార్కెట్‌లో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు గిట్టుబాటు ధర లభించేలా వ్యాపారులు సహకరించాలని కోరిన ఆయన, మార్కెట్‌లో విశ్రాంతి గదులు, తాగునీరు, వైద్య సదుపాయాలు వంటి అవసరమైన సౌకర్యాలు



కల్పించాలని సూచించారు. వాహనాల రాకపోకలు పెరిగే నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పోలీస్ అవుట్‌పోస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు నిఘా కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మామిడి పండ్ల పక్వానికి అనుమతించిన ఇథిలీన్ పదార్థాలనే ఉపయోగించాలని, కల్తీ రసాయనాలు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులను ఇబ్బందులకు గురిచేసే వ్యాపారులపై విజిలెన్స్ విభాగం నిరంతరం తనిఖీలు నిర్వహిస్తుందని తెలిపారు. గత ఏడాది సుమారు 1.40 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి దిగుబడి నమోదు కాగా, ఈసారి దానిని మించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ప్రతి వారం పాలకవర్గం సమావేశమై ఏర్పాట్లను పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ భాస్కర చారి, సభ్యులు జైపాల్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, రఘుపతి రెడ్డి, అంజయ్య, నవరాజ్, లక్ష్మి, గణేశ్ నాయక్, గోవర్ధన్ రెడ్డి, వెంకటేశ్వర్లు గుప్తా, ఇబ్రహీం, మార్కెట్ ఉన్నత శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్, అలాగే ఫుడ్ సేఫ్టీ, ఐపీఎం, పోలీస్, ట్రాఫిక్, ఫైర్ విభాగాల అధికారులు, సిబ్బంది, వ్యాపారులు, రైతులు పాల్గొన్నారు.

# శ్రీరామ నవమి సందర్భంగా మద్యం దుకాణాలకు బ్రేక్

**శాంతి భద్రతల కోసం కఠిన ఆదేశాలు పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు**




హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి మార్చ్ 26:-శ్రీరామ నవమి పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పోలీస్ కమిషనర్ జి. సుధీర్ బాబు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. పండుగ నేపథ్యంలో ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, కమిషనరేట్ పరిధిలోని అన్ని మద్యం విక్రయ కేంద్రాలను తాత్కాలికంగా మూసివేయాలని నిర్ణయించారు. 27 మార్చి 2026 (శుక్రవారం) ఉదయం 10:00 గంటల నుండి రాత్రి 10:00 గంటల వరకు వైన్ షాపులు, కల్లు దుకాణాలు (టాడీ షాప్స్), బార్లు మరియు రెస్టారెంట్లలోని బార్ విభాగాలు పూర్తిగా మూసివేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. అయితే, స్టార్ హోటళ్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లకు ఈ నిబంధన నుండి మినహాయింపు కల్పించడం జరిగింది. పండుగ రోజున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. ఇక ప్రజలు కూడా పోలీసుల ఆదేశాలను పాటిస్తూ, పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కమిషనరేట్ విజ్ఞప్తి చేసింది. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా అన్ని ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. శ్రీరామ నవమి పండుగ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ట్రాఫిక్ నియంత్రణతో పాటు భద్రతా ఏర్పాట్లను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచనలు ఇచ్చినట్లు తెలుస్తోంది

# ఆరుట్ల గ్రామానికి 90 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణం

**– ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవతో**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 26:-మంచాల మండలం, ఆరుట్ల గ్రామం:



గ్రామీణ అభివృద్ధికి మరొక కీలక ముందడుగు పడింది. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి ప్రత్యేక చొరవతో, హెచ్ఎండిఏ నిధుల నుండి ఆరుట్ల గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి ?90 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. ఈ అభివృద్ధి పనులకు అతి త్వరలోనే ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహించి పనులు ప్రారంభించనున్నారు. గ్రామంలో ప్రధాన వీధులు, అంతర్గత రహదారులు మెరుగుపడేలా ఈ నిధులు వినియోగించబడనున్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు మంజూరైన రోడ్లను పరిశీలించి, పనుల అమలు తీరు, అవసరాలను సమీక్షించారు. గ్రామ అభివృద్ధిపై ఎమ్మెల్యే చూపుతున్న శ్రద్ధకు వారు అభినందనలు తెలిపారు. ముఖ్యాంశాలు: 90 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆమోదం. గ్రామంలో ప్రధాన అంతర్గత రహదారుల అభివృద్ధి. త్వరలో శంకుస్థాపనతో పనుల ప్రారంభం. ప్రజల అవసరాల ఆధారంగా ప్రాధాన్యత కేటాయింపు. గ్రామాభివృద్ధికి ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి. గ్రామ ప్రజలు మాట్లాడుతూ, ఈ రోడ్ల నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగుపడటమే కాకుండా, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బం దులు తగ్గుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరుట్ల గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తు న్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# కర్ణంగూడ గ్రామం అభివృద్ధిలో జోరు

**– ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 26:-కర్ణం గూడ గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించే దిశగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (చీ=జు+గా) ద్వారా రూ. 5 లక్షల నిధులు మంజూరు చేయబడి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ క్రమంలో గ్రామంలోని కోట మైసమ్మ దేవాలయం నుంచి వంగపల్లి కిషన్ ఇంటి వరకు కొత్త రహదారి నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ రహదారి పూర్తయిన తరువాత గ్రామ ప్రజలకు, ముఖ్యంగా రైతులు, విద్యార్థులకు రాకపోకలు



సులభతరం కానున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఒంగేటి తిరుమల్ రెడ్డి, ఉప సర్పంచ్ యంపల్ల రవీందర్ రెడ్డి, పాల్గొని పనులను పర్యవేక్షించారు. అలాగే వార్డు సభ్యులు యంపల్ల మహిపాల్ రెడ్డి, పండల్ల రాజు గౌడ్, పండాల ధనలక్ష్మి, నల్లబోలు కీర్తి గార్లు కూడా హాజరై అభివృద్ధి పనులపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. ఇదే కార్యక్రమంలో గ్రామానికి చెందిన యంపల్ల భీమ్ రెడ్డి, మాణిక్య రెడ్డి, యాదయ్య గౌడ్, ధర్మారెడ్డి తదితర గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, గ్రామ అభివృద్ధికి సహకరిస్తామని తెలిపారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి , స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు ఐదు లక్షల ఎల్ ఓ సి మంజూరు

**– ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చొరవ**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 26:-దండుమైలారం గ్రామానికి చెందిన తలారి భాస్కర్ భార్య తలారి సంతోష తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న విషయం గ్రామ సర్పంచ్ ఈదులకంటి నరేష్ గౌడ్ దృష్టికి తీసుకువచ్చారు. వైద్యులు సంతోష కి అత్యవసరంగా గుండె శస్త్రచికిత్స (హార్ట్ ఆపరేషన్) చేయాలని సూచించారు. ఈ విషయాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న సర్పంచ్ నరేష్ గౌడ్, వెంటనే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ని సంప్రదించారు. పరిస్థితిని వివరించి, సంతోషకి తక్షణ వైద్య సహాయం అందించాలంటూ విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మానవత్వంతో స్పందిస్తూ వెంటనే ఎల్ ఓ సి ద్వారా రూ. 5,00,000/- (ఐదు లక్షల రూపాయలు) మంజూరు చేయించారు. ఈ సహాయం సంతోష చికిత్సకు ఎంతో ఉపశమనం కలిగించనుంది. గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఈ సహాయానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, అవసర సమయంలో స్పందించిన నాయకత్వాన్ని ప్రశంసించారు. అదేవిధంగా సర్పంచ్ నరేష్ గౌడ్ చొరవను కూడా గ్రామస్తులు అభినందించారు. ఈ ఘటన స్థానిక నాయకత్వం ప్రజల ఆరోగ్య సమస్యలపై చూపుతున్న శ్రద్ధను ప్రతిబింబిస్తూ, ప్రజలకు విశ్వాసాన్ని కలిగించే ఉదాహరణగా నిలిచింది.

# ఘనంగా శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ మహోత్సవం

**– భక్తి శ్రద్ధల మధ్య శ్రీరామ్ నగర్‌లో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు విజయవంతం**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 26:-హయత్ నగర్, లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని హయత్ నగర్ ప్రాంతం శ్రీరామ్ నగర్ కాలనీలో నిర్మితమవుతున్న శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో పలు పుణ్య కార్యక్రమాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజ ప్రతిష్ఠ, శాంతి కళ్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జక్కిడి రఘువీర్ రెడ్డి, చైర్మన్ జక్కిడి చారిటబుల్ ట్రస్ట్, సీనియర్ నాయకులు దీ=గా పార్టీ, ఎల్.బి.నగర్ మాట్లాడుతూ, ఇలాంటి పుణ్య కార్యక్రమాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలుస్తాయని తెలిపారు. సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంచడంలో ఈ వేడుకలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, ప్రతి ఇంట్లో సుఖశాంతులు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని



విజయవంతం చేసిన దేవస్థాన నిర్మాణ కమిటీ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ వాసులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగాలని ఆశాభావం వ్యక్తం.

# ఎలివేటెడ్ కారిడార్ల భూ నిర్వాసితులకు మెరుగైన పరిహారం అవసరం

**– ప్రభుత్వ దృష్టికి తెచ్చిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్**



(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చి 26:- హైదరాబాద్ నగరాన్ని ఉత్తర తెలంగాణ ప్రాంతంతో సమర్థవంతంగా అనుసంధానం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంపై అసెంబ్లీలో చర్చ జరిగింది. ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి, జేబీఎస్ నుంచి శామీర్‌పేట్ వరకు ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న ఈ ప్రాజెక్టును ప్రజాప్రయోజన దృష్ట్యా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ, కారిడార్ల నిర్మాణం కోసం భూములను కోల్పోతున్న కుటుంబాలకు తగిన న్యాయం జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. భూ నిర్వాసితులకు మరింత మెరుగైన పరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రహదారుల విస్తరణ పరిమాణంపై స్పష్టమైన సమాచారం లేకపోవడం వల్ల ప్రజల్లో అనుమానాలు నెలకొంటున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులు ప్రత్యక్షంగా భూ నిర్వాసితులతో సమావేశమై ప్రాజెక్టు వివరాలను వివరించి, వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ప్రాజెక్టు అమలు సమయంలో ప్రజల నమ్మకాన్ని పొందడం ముఖ్యమని, పారదర్శకంగా వ్యవహరించడం ద్వారా సమస్యలను తగ్గించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# శ్రీరాముని ఆదర్శాలు ప్రతి మనిషికి మార్గదర్శకం కావాలి"మంచిరెడ్డి కిషన్ రెడ్డి

**– ధర్మం, న్యాయం, సత్యం పాటిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుంది"మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి**

(హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి) మార్చ్ 26:-శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు మాజీ ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి. ఈ సందర్భంగా వారు విడుదల చేసిన సందేశంలో శ్రీరాముని జీవితం మనుషులకు శాశ్వత స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సత్యనిష్ఠ, ధర్మబద్ధత, కర్తవ్యనిర్వహణలో శ్రీరాముడు చూపించిన మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని తెలిపారు. కుటుంబ విలువలు, పెద్దల పట్ల గౌరవం, సమాజ పట్ల బాధ్యత వంటి అంశాలను శ్రీరాముని జీవితం ద్వారా మనం



నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.
ప్రస్తుతం సమాజంలో పెరుగుతున్న విభేదాలు, అసహనం వంటి సమస్యలను అధిగమించాలంటే శ్రీరాముని ఆలోచనలు, సిద్ధాంతాలు ఎంతో అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ప్రతి వ్యక్తి తన బాధ్యతలను నిజాయితీగా నిర్వర్తిస్తూ, ఇతరులకు సహాయం చేయాలని సూచించారు. శ్రీరామనవమి పండుగ మనలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తుందని తెలిపారు. యువత ప్రత్యేకంగా శ్రీరాముని గుణగణాలను ఆచరణలో పెట్టి, మంచి సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఇక ప్రజలందరూ ఐక్యంగా ఉండి, శాంతి, సౌభ్రాతృత్వంతో జీవిస్తూ రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు నెలకొని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని శ్రీరాముని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తూ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర కమిటీ ఏకగ్రీవ ఎన్నికలు

**– కోరే సాయిరాం రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం**

(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 26:–తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికలు గురువారం ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా హాజరైన సభ్యుల సమక్షంలో జరిగిన ఈ ఎన్నికల్లో అన్ని పదవులు ఏకగ్రీవంగా భర్తీ కావడం విశేషం.

ఈ ఎన్నికల సందర్భంగా సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా కోరే సాయిరాం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే సంస్థ సాంస్కృతిక సారథి అధ్యక్షుడిగా బుల్లెట్ వెంకన్న, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా కూరాకుల భారతక్క బాధ్యతలు స్వీకరించారు. సలహాదారుగా తెల్లగా మల్ల లింగయ్యను నియమించారు.

ప్రధాన కార్యదర్శిగా సింగర్ బోయిన లింగన్న ఎంపిక కాగా, సహాయ కార్యదర్శులుగా రామసాని పుల్లయ్య, పూలక్క, భూతం రవి, పెరమండ్ల సంజీవ నియమితులయ్యారు. యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బట్టు లింగం ఎన్నికయ్యారు. అదేవిధంగా ఉపాధ్యక్షుల నియామక ప్రక్రియ కూడా ఏకగ్రీవంగా పూర్తయింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలను నెరవేర్చేందుకు సమితి కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సంస్థను మరింత బలోపేతం చేయడమే కాకుండా, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే యువతలో దేశభక్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించేందుకు ప్రత్యేక



కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. సమితి కార్యకలాపాలను గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు విస్తరించి, తెలంగాణ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషిస్తామని నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

# ఏప్రిల్‌లోనే మే జూన్ రేషన్ పంపిణీ : కార్డుదారులు ఆందోళన చెందవద్దు

**– జిల్లాలో ఇంధన కొరత లేదు నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి**

**– పౌరసరఫరాల అధికారి వనజాత హెచ్చరిక**

(హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) మార్చ్ 26:–ఏప్రిల్ నెలలోనే మే జూన్ నెలలకు సంబంధించిన రేషన్ సరఫరా చేస్తున్నట్లు సివిల్ సప్లై అధికారి వనజాత తెలిపారు. జిల్లాలో రేషన్ సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని, కార్డుదారులు ఎలాంటి ఆందోళన చెందకుండా తమకు కేటాయించిన రేషన్‌ను సమయానికి తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ప్రస్తుతం సుమారు 6 లక్షల 61 వేల రేషన్ కార్డులు ఉండగా, వాటి ద్వారా సుమారు 22 లక్షల మంది ప్రజలకు లబ్ధి చేకూరుతోంది అని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా ప్రతి కుటుంబానికి అవసరమైన ధాన్యాన్ని సమృద్ధిగా అందిస్తున్నామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన వారిని కూడా పరిగణలోకి తీసుకుని, జిల్లాలో ప్రతి నెల 17 నుండి 18 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నామని వెల్లడించారు. సరఫరా వ్యవస్థలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు.రేషన్ షాపుల్లో పారదర్శకతతో పంపిణీ జరుగుతోందని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని కార్డుదారులను కోరారు.:– జిల్లాలో ఎటువంటి ఇంధన కొరత లేదని పౌరసరఫరాల అధికారి వనజాత స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు అపోహలకు లోనై ఇంధనాన్ని అధికంగా నిల్వ చేసుకోవద్దని సూచించారు.ఇటీవలి కాలంలో పుకార్లు వ్యాపిస్తున్న నేపథ్యంలో



ప్రజలు భయాందోళనకు గురవకుండా ఉండాలని, అవసరమైనంత మాత్రమే వినియోగించుకోవాలని తెలిపారు. ఇంధన సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని, ఎక్కడా అంతరాయం లేదని పేర్కొన్నారు. అదేవిధంగా, గ్యాస్ సిలిండర్ల విషయంలో కఠిన నిబంధనలు అమల్లో ఉన్నాయని హెచ్చరించారు. గ్యాస్ డెలివరీ సిబ్బంది ప్రైవేట్ వ్యక్తులకు లేదా అనధికారికంగా గ్యాస్ సరఫరా చేస్తే, సంబంధిత సిబ్బంది, గ్యాస్ ఏజెన్సీలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ప్రజలు అధికారిక మార్గాల ద్వారానే గ్యాస్, ఇంధనాన్ని పొందాలని, ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనిస్తే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# తెలంగాణ ఉత్సవాల కమిటీ చైర్మన్ గా ప్రభుత్వ దృష్టిలో డా అల్లి బిల్లీ మహేందర్

టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక సంఘకర్త దళిత ఉద్యమకారులు
2025 తెలంగాణ ఉత్సవాల కమిటీ చైర్మన్
గా బాధ్యతలను 2025 నాటికి కొనసాగించిన ఇటుక రాజు మాదిగ గారి
తర్వాత తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా
తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ చైర్మన్ గా ప్రభుత్వ దృష్టిలో డాక్టర్ అల్లి బిల్లి మహేందర్ పేరు ఈ మధ్యన సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది
తెలంగాణ రాష్ట్ర ఉత్సవాల కమిటీ చైర్మన్గా
అనేకమంది దళిత సంఘాల నాయకులు
ఈ ఉత్సవాల కమిటీ చైర్మన్ పదవి కోసం
ప్రభుత్వ దృష్టిలో అనేక మంది పేర్లు ఉన్నా కానీ బోడుప్పల్ చిలిక నగర్ డివిజన్ కి
చెందిన డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ పేరు
ప్రభుత్వ అధికారుల దృష్టిలో బాగా వినిపిస్తుంది డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ సామాజిక సేవా వాది
సమాజం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహించి సామాజిక సేవలో సమాజం కోసం ఎంతగానో కృషి చేస్తూ అనేకమంది
సామాన్య ప్రజలకు పేరు పరిచయం లేని వ్యక్తిగా అతని యొక్క సేవ కార్యక్రమాలు అనేకం కరోనా కష్ట కాలంలో అనేకమందికి సొంతంగా మెడికల్ ద్వారా
కరోనా కష్టకాలంలో మాస్కుల పంపిణీ
నిత్యవసర సరుకుల పంపిణీ
కరోనా వచ్చిన కరోనా రోగులకు
మెడిసిన్ తో పాటు ఆహార పదార్థాలను
చిలికా నగర్ డివిజన్ నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పల్లెలకు
కరోనా పేషెంట్ల దగ్గరికి వెళ్లి
వారి ఆరోగ్య విషయంలో కరోనా రోగులకు
మనోధైర్యాణి నింపి మీకు భరోసాగా నేనున్నానంటూ సామాజిక సేవలు అందించి
యూత్ డెవలప్మెంట్ సమాజ సేవలో భాగంగా గౌరవ డాక్టరేట్ పొంది
సామాజిక సేవ రత్న అవార్డును కూడా అందుకున్నారు డాక్టర్ అల్లి బిల్లి మహేందర్
కుల మతాలకు అతీతంగా అందరితో మమేకమై ఇటు మాదిగ ఉద్యమానికి తన వంతుగా మాదిగ సోదరులకు ఎమ్మార్పీఎస్ నేతలకు తన యొక్క సాయ సహకారాలను ఎమ్మార్పీఎస్ కు అందించి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో కూడా భాగమైన వ్యక్తి డాక్టర్ అల్లి బిల్లీ మహేందర్
ఎమ్మార్పీఎస్ దండోరా ఉద్యమకారులు
జన్ను కనకరాజు మాదిగ తో కూడా
మాల మాదిగ ఉద్యమానికి ఎప్పుడు అండదండగా నిలుస్తూ అన్ని కుల సంఘాలకు మద్దతుగా తన గలాన్ని వినిపిస్తూ అంబేద్కర్ వాదంతో పూలే వాదంతో కాన్సీరామ్ వాదంతో జగ్జీవన్ గారి వాదంతో అణగారిన వర్గాల కొరకు దళిత ఎస్సి, ఎస్టీ బీసీ హక్కుల కొరకు
నిరంతరం అంబేద్కర్ వాదంతో
సామాజిక సేవలో ముందున్నారు
డాక్టర్ అల్లిబిల్లి మహేందర్....
మాల మహానాడు గ్రేటర్ హైదరాబాదు హైదరాబాద్ అధ్యక్షులుగా కూడా మాల మహానాడు ఉద్యమంలో సామాజిక సేవలుమాల మహానాడు జాతీయ అధ్యక్షులు గౌరవ ఎమ్మెల్సీ ప్రభుత్వ మండలి విప్ డాక్టర్ అద్దంకి దయాకర్
గారి ఆధ్వర్యంలో మాల మహానాడు సంఘానికి నిరంతరం కృషి చేసే లీడర్డా అల్లి బిల్లీ మహేందర్
తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ గారితో కూడా అనేక కార్యక్రమాల్లో పాల్గొంటు
మలాల హక్కుల కోసం
డిల్లీ వేదికగా జంతర్ మంతర్ లో
చలో మాల హాలో డిల్లీ కార్యాచరణకు
ప్రత్యేకంగా శ్రీకారం చుట్టిన నాయకులు
డా,, అల్లి బిల్లీ మహేందర్
ఉత్సవాల కమిటీ చైర్మన్ పదవి
డాక్టర్ అల్లిబిల్లి మహేందర్ కి
తప్పకుండా వస్తుందని పలువురు సామాజిక కార్యకర్తలు కుల సంఘ నేతలు దళిత వర్గాల నాయకులు ఉత్సవాల కమిటీ చైర్మన్ పదవి కోసం అల్లు బిల్లి మహేందర్ పేరును
ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లే కార్యక్రమంలో
కీలక పాత్ర పోషిస్తున్నారు
మాదిగ రిజర్వేషన్ పోరాట
సమితి నాయకులు మాల
మహానాడు నాయకులు
రమేష్ దారమళ్ళ

## అతివేగంగా వాహనాలు నడపవద్దు...



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిది ) :ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మద్దిరాల మండల కేంద్రంలో ఆటో స్టాండ్ వద్ద అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించి ఆటో డ్రైవర్లకు మరియు ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి డ్రైవర్లకు,ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వీరన్న మాట్లాడుతూ రోడ్డు ప్రయాణ సమయంలో ప్రజలు ముందస్తు జాగ్రత్తలు పాటిం చడం ద్వారానే ప్రమాదాలు నివారించవచ్చునని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని రోడ్డు నియమ నిబంధనలను పాటించాలని కోరారు. ఇతర వాహ నాలను ఓవర్ టేక్ చేసేటప్పుడు జాగ్రత్తగా వెళ్ళాలి,
అతి వేగంగా వాహనాలు నడపవద్దు అని కోరారు.

## గ్రామం లో సమస్య లు తెలుసుకుంటన్న..సర్పంచ్



హైదరాబాద్ ఎస్టేట్ మద్దిరాల (ప్రతినిది) :మండల పరిదిలోని ముకుందాపురం గ్రామంలో గ్రామ సర్పంచి ఒకటో వార్డు నుండి పదో వార్డు వరకు ప్రతి వార్డులో ప్రతి వార్డు నెంబర్ను తీసుకొని అలాగే గ్రామ పంచాయతీ సిబ్బందులను తీసుకొని ప్రతి వార్డులోనే సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం జరుగుతుంది ఈరోజు ఒకటో వార్డులోని ఒకటో వార్డు నెంబరు అలాగే గ్రామ సర్పంచ్ ఒకటో వార్డులో ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమం లో వార్డు సభ్యులు రేసు దయకర్, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారానికి పాల్పడిన సివిల్ ఇంజనీర్ ను కఠినంగా శిక్షించాలి

**– గిరిజన సహాయ రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్**



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి శ్రీకాకుళం :గిరిజన బాలికపై అత్యాచారానికి పాల్పడిన సివిల్ ఇంజనీర్ గా పనిచేస్తున్న వెంకట రమణ పై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.శ్రీను నాయక్ అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ శ్రీకాకుళం శృంగారపు కోట లోని ప్రైవేట్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న మొదటి సంవత్సరం బాలికను చదువు చెప్పుతానని తల్లిదండ్రులకు నమ్మబలికి బాలికపై విశాఖలో వెంకటరమణ అత్యాచారం చేశారని, ఈ విషయం సామాన్య ప్రజలను సైతం కంటతడి పెట్టిస్తుందన్నారు. గిరిజన సమాఖ్య నుంచి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పోలీసులు వెంకటరమణకు ఉరి శిక్ష పడేవిధంగా చేయాలని కోరారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యనముల రేవంత్ రెడ్డి గారిని కలిసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్

**– ఉద్యమకారుల పరిస్థితుల పై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు**



హైదరాబాద్ ఎస్టేట్ న్యూస్ ప్రతినిధి :ఈరోజు 26/3/2026 రోజున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ గారు తెలంగాణ రాష్ట్ర లిముఖ్యమంత్రి శ్రీ ఎనముల రేవంత్ రెడ్డి గారిని తెలంగాణ శాసనసభలో,కలవడం జరిగింది ముఖ్యమంత్రి గారిని కలిసి ప్రస్తుతం రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ కారుల తక్షణ పరిస్థితి గురించి సవివరంగా కులం కుశంగా వివరించడం జరిగింది ముఖ్యమంత్రి గారు సావధానంగా ప్రతి ఒక్క విషయం వినడం జరిగింది తెలంగాణ ఉద్యమకారుల యొక్క హామీలు అమలు కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల మనోభా వాలను గుర్తిస్తూ మీరు నిర్ణయం తీసుకోవాల్సిందిగా వారిని అభ్యర్థించడం జరిగింది . వారు స్పందిస్తూ తెలంగాణ ఉద్యమకారుల యొక్క స్థితిగతులు ప్రస్తుత పరిస్థితుల పై మాకు ఆలోచన ఉన్నదని వీలైనంత త్వరగా కమిటీని ఏర్పాటు చేసే పనిలో ఉన్నామని కొంచెం ఓపికగా ఉండండి తప్పకుండా మీకు న్యాయం చేసే బాధ్యత నాపై ఉన్నదని వారు తెలపడం జరిగింది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి గారికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (రిజిస్టర్డ్ ) రాష్ట్ర కమిటీ పక్షాన యావత్ తెలంగాణ ఉద్యమకారుల ప్రతి ఒక్కరి పక్షాన కృతజ్ఞతలు తెలపడం జరిగింది

